

# మనం మెదక్

సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం । 5 । జూన్। 2026 పేజీలు: 7


## ఈనెల 7న కల్వకుంట కవిత

# సంగారెడ్డికి రాక



జెండా పండుగను విజయవంతం చేయండి.

టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి.

3

# మొక్క నాటండి... భూమిని కాపాడండి

పచ్చదనం పెంచుదాం ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గిద్దాం

మొక్కలను పెంచుదాం ......పచ్చదనం దిశగా ప్రయాణం చేద్దాం...

ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించండి పర్యావరణాన్ని కాపాడుదాం....

పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం.. సెట్విన్ గవర్నమెంట్ స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అమీనా భాను

2




సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సెట్విన్ కార్యాలయంలో మై భారత్ మీరా యువభారత్ మరియు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించండి- పర్యావరణాన్ని కాపాడుదాం అను పోస్టర్ ను ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5న పురస్కరించుకొని సెట్విన్ గవర్నమెంట్ స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ అమీనా భాను సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సామాజికవేత్త వలస సుభాష్ ఇద్దరి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేశార్చు.



## యువత భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యం

2

అమెరికా ఎన్ఆర్ఐ గోపాల్

టి.కె. కృష్ణ ప్రేరణాత్మక సందేశం..

యువతలో నాయకత్వ లక్షణాలు, సాంకేతిక నైపుణ్యాలు, ప్రపంచ స్థాయి అవకాశాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ హుస్నాబాద్లో గురువారం యువత భవిష్యత్తును తీర్చిదిద్దడం అనే అంశంపై నిపుణుల ఉపన్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## రాజీవ్ యువ వికాసం మరిచిన

# కాంగ్రెస్ ప్రభుత్వం



మైనార్టీలకు స్కూటీలు దూదేకులకు, ఫకీరులకు ఒక లక్షా రూపాయల వరకు ఆర్థిక సాయం అందిస్తామంటూ మైనార్టీలకు మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

లక్షలాది యువత ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకున్నా ఇప్పటివరకు ఏ ఒక్క యువతకు దక్కని రాజీవ్ యువ వికాస్ పథకం

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడ్డ బీసీ మైనారిటీల సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్

2

రాజీవ్ యువ వికాసం అనేది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక ప్రతిష్టాత్మక పథకమని, ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్, ఈబీసీ వర్గాలకు చెందిన యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయం అందించాలని సంకల్పించిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర బీసీ మైనారిటీల సంఘం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ ఆరోపించారు.

# మొక్క నాటండి... భూమిని కాపాడండి

**పచ్చదనం పెంచుదాం ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గిద్దాం మొక్కలను పెంచుదాం ......పచ్చదనం దిశగా ప్రయాణం చేద్దాం.... ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించండి పర్యావరణాన్ని కాపాడుదాం.... పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం – సెట్విన్ గవర్నమెంట్ స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అమీనా భాను**




సిద్దిపేట రిపోర్టర్, జూన్04 మనం న్యూస్ : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సెట్విన్ కార్యాలయంలో మై భారత్ మీరా యువభారత్ మరియు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించండి- పర్యావరణాన్ని కాపాడుదాం అను పోస్టర్ ను ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5న పురస్కరించుకొని సెట్విన్ గవర్నమెంట్ స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ అమీనా భాను సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సామాజికవేత్త వలస సుభాష్ ఇద్దరి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు.

ఈ సందర్భంగా అమీనా భాను మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించండి అని ఆమె అన్నారు. చెట్లను విరివిగా పెంచాలి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి ఆమె అన్నారు.

ఒక మొక్క నాటండి భూమిని కాపాడండి పచ్చదనం పెంచుదాం కాలుష్యాన్ని తగ్గిద్దాం అని వారు పేర్కొన్నారు పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఆమె పిలుపునిచ్చారు. పర్యావరణహిత ఉత్పత్తులను ఉపయోగించండని ఆమె అన్నారు పర్యావరణాన్ని కాపాడుదాం భవిష్యత్తును రక్షిద్దామని ఆమె పేర్కొన్నారు. పర్యావరణ కోసం ఎంతగానో కృషి చేస్తున్న వలస సుభాష్ ను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజానీకానికి ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. ఇంటికో చెట్టు ఊరంతా వనం అనే నినాదంతో ముందుకు పోదామని ఇంటి వద్ద మొక్కలను పెంచాలని పచ్చదనం దిశగా ప్రయాణం చేద్దాం అని విద్యార్థులకు ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రకృతిని ప్రేమించండి పర్యావరణ రక్షించండి పర్యావరణహితం మన అభిమతం కావాలి ఆయన కోరారు ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని ఆయన వేడుకున్నారు.

సమాజమంతా పర్యావరణం కోసం ఆలోచించాలని కోరారు మన ఇంటి వద్ద ఎన్ని ముక్కలు పెట్టాం నీటిని పోస్తున్నామా అని ఆలోచన చేయాలని ఆయన కోరారు. పర్యావరణాన్ని సంరక్షించుకుంటే ఆరోగ్యం అంతమైన సమాజ నిర్మాణం అవుతుందని అటువైపు ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు మొక్కలు నాటండి ప్రతి జీవికి స్వచ్ఛమైన గాలిని అందించండి అని వారి కోరారు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని ఆయన కోరారు.

మీద ఉన్న జీవరాశులు వృక్ష సంపద కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు కాలుష్యాన్ని తగ్గిద్దాం మొక్కలను పెంచుదాం అనే నినాదంతో ముందుకు సాగుదామని ఆయనే ప్రజల్ని వేడుకున్నారు మొక్కలు నాటుదాం భావితరాలకు భవిష్యత్తును ఇద్దాం వారు అన్నారు పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత గుర్తించాలని పేర్కొన్నారు మొక్కలు పెంచితేనే మానవ మునగడ ఆయన కోరారు పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలని అన్నారు జీవరాసులను కాపాడవలసిన బాధ్యత అందరి పైన ఉందని ఆయన గుర్తు చేశారు అడవి సంపదను కాపాడాలని ఇంటివద్ద చెట్టును పెంచండి అని ప్రజలకు విద్యార్థులకు వృక్షో రక్షితి రక్షిత అని పిలుపునిచ్చారు. పర్యావరణ దిక్సూచి సహజమైన అడవి సంపదని ఆయన అన్నారు.

వేసవి తాపం నుంచి పశుపక్షాదులను కాపాడాలని పర్యావరణంలో జరుగుతున్నటువంటి వాతావరణ మార్పులకు కారణమైన మానవుడు మళ్లీ పర్యావరణ పరిరక్షణ కోసం ఆలోచించి ప్రకృతిలో మానవుడు చేస్తున్న వికృతిని ఆపాలని ఆయనే పేర్కొన్నారు పర్యావరణ పరిరక్షణ కోసం మనమంతా ఆలోచించాలని ఆయన వేడుకున్నారు ఇలాంటి పర్యావరణ మహా ఉద్యమంలో విద్యార్థులు యువత సమాజం కలిసి రావాలని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సామాజిక వేత్త వలస సుభాష్ కోరారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా యువజన సంఘాల అధ్యక్షులు రాజ గౌడ్,సిట్విన్ సిబ్బంది, శ్రీనివాస్ కుమార్,శిక్షణ పొందుతున్న యువతులు తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యం...

**అమెరికా ఎన్ఆర్ఐ గోపాల్ టి.కె. కృష్ణ ప్రేరణాత్మక సందేశం..**



హుస్నాబాద్, జూన్ 4 మనం న్యూస్: యువతలో నాయకత్వ లక్షణాలు, సాంకేతిక నైపుణ్యాలు, ప్రపంచ స్థాయి అవకాశాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ హుస్నాబాద్లో గురువారం యువత భవిష్యత్తును తీర్చిదిద్దడం అనే అంశంపై నిపుణుల ఉపన్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమెరికాలోని అయోవా రాష్ట్రం వెస్ట్ డెస్ మొయిన్స్కు చెందిన కృష్ణ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్, ఇన్క్ సంస్థ అధ్యక్షులు, ఎన్ఆర్ఐ గోపాల్ టి.కె. కృష్ణ ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేగంగా మారుతున్న ప్రపంచంలో ఇంజినీరింగ్ విద్యార్థులు కేవలం సాంకేతిక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు నిరంతర అభ్యాస దృక్పథం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. తిరుపతి రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సతీష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, విద్యార్థులను ప్రపంచ స్థాయి సవాళ్లకు సిద్ధం చేసే ఇటువంటి కార్యక్రమాలు ఉన్నత విద్యా సంస్థలకు గౌరవాన్ని తీసుకువస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యాసంస్థలు యువత ప్రతిభను వెలికితీయడంలో, వారిని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని ప్రముఖులు అభిప్రాయపడ్డారు. పరిశ్రమలు, అంతర్జాతీయ అవకాశాలు మరియు విద్యా రంగాల మధ్య వారధిగా నిలిచే నిపుణుల ఉపన్యాసాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొని ముఖ్య వక్తతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ తమ కెరీర్ ప్రణాళికలు, వృత్తిపరమైన అభివృద్ధి, ఇంజినీరింగ్ మరియు సాంకేతిక రంగాల్లోని అవకాశాలపై విలువైన అవగాహన పొందారు. నాణ్యమైన విద్య, నిపుణుల మార్గదర్శకత్వం ద్వారా విద్యార్థులను శక్తివంతం చేసి వారి భవిష్యత్తును మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కళాశాల కట్టుబడి ఉందని నిర్వాహకులు తెలిపారు.

# జహీరాబాద్‌లో ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు



జహీరాబాద్ జూన్ 4 మనం న్యూస్: జహీరాబాద్ నియోజక వర్గంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు 54వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గొల్ల గుండప్ప, ఝరాసంగం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ కురుమ, మొగుడంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, జహీరాబాద్ పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు,

నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు కార్యకర్తలతో కలిసిఝరాసంగం శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి అభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగాపట్టణంలోని పాత ఈద్గా ప్రాంతంలోని హజ్రత్ సయ్యద్ అజీజోద్దీన్ ఖాద్రి దర్గాలో దువా కార్యక్రమాన్ని, మెథడిస్టు సెంట్రల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు మాట్లాడుతూ జన హృదయ నేత,అందరి ఆత్మీయ నాయకులు, ప్రజలు మెచ్చిన నేత, ప్రజల కోసం కష్టపడే మాజీ మంత్రి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన్నీరు హరీష్ రావు వారు నిండు నూరేళ్ళు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.సర్వమత ప్రార్థనలను నిర్వహించిననంతరం కేక్ కట్ చేసి, జన్మదిన వేడుకలు జరుపుకున్నామని తెలిపారు.

హరీష్ రావు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరారు. ప్రజల కోసం జీవిస్తూ, ప్రజల కోసమే పరిపాలన చేస్తామని పేర్కొన్నారు. రాబోయే కాలంలో కేసీఆర్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టి ముందుకు వెళ్తామని చెప్పారు. మరొకసారి మాజీ మంత్రి హరీష్ రావుకు ప్రజల తరపున, పార్టీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు అన్నారు.

# ఈనెల 7న కల్వకుంట కవిత సంగారెడ్డికి రాక

**జెండా పండుగను విజయవంతం చేయండి.**
**టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ దయాకర్ రెడ్డి.**

సంగారెడ్డి జూన్ 4 మనం న్యూస్ ప్రతినిధి : ఈనెల 7వ తేదీన తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట కవిత సంగారెడ్డి కి రానున్నట్లు సంగారెడ్డి నియోజకవర్గ వ్యవహారాల ఇంచార్జ్ దయాకర్ రెడ్డి ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని నిర్వహించబోయే జెండా పండుగను ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి తెలంగాణ రక్షణ సేన నాయకురాలు కల్వకుంట కవిత విచ్చేస్తున్నట్లు తెలిపారు . ఏడవ తేదీ ఉదయం 11 గంటలకు స్థానిక పి ఎస్ ఆర్ గార్డెన్ నుండి భారీ ర్యాలీ ప్రారంభమై ఈ ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగుతూ తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకుంటుందని ఈ జెండా పండుగ ఉత్సవాల నిర్వహణకు జిల్లా ఇంచార్జ్ లుగా ఏం బాలయ్య శ్రీనివాస్ రెడ్డి వివరిస్తున్నారని అన్నారు.ఈ ఉత్సవాల్లో భాగంగా పార్టీ సిద్ధాంతాలు ఆశయాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున తరలివస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కేవలం టిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం మని పంచ జన్యం సిద్ధాంతాలతో పార్టీ ప్రజల్లోకి దూసుకుపోతుందని నాయకులు స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లాలో యువత భాగస్వామ్యంతో పార్టీ మరింత గుంజుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్ణాకర్, సీనియర్ నాయకులు కృష్ణమోహన్ నవీన్ కృష్ణ రెడ్డి సుధాకర్ నితిన్ కుమార్ సాయి కేడిఆర్ యువసేన అధ్యక్షుడు గోపాల్ రెడ్డి మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**మైనార్టీలకు స్కూటీలు దూదేకులకు, ఫకీరులకు ఒక లక్షా రూపాయల వరకు ఆర్థిక సాయం అందిస్తామంటూ మైనార్టీలకు మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**లక్షలాది యువత ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకున్నా ఇప్పటివరకు ఏ ఒక్క యువతకు దక్కని రాజీవ్ యువ వికాస్ పథకం**

**రేవెంత్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడ్డ బీసీ మైనారిటీల సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్**

జహీరాబాద్ జూన్ 4 మనం న్యూస్: రాజీవ్ యువ వికాసం అనేది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక ప్రతిష్టాత్మక పథకమని, ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్, ఈబీసీ వర్గాలకు చెందిన యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయం అందించాలని సంకల్పించిన రేవెంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర బీసీ మైనారిటీల సంఘం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ ఆరోపించారు. గత శాసనసభ ఎన్నికల్లో టీపిసిసి అధ్యక్షుడి హోదాలో ఉన్న రేవెంత్ రెడ్డి రాజీవ్ యువ వికాస్ పథకం కింద మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక ఆ హామిని

తుంగలో తొక్కి మోసం చేశారని ఆయన ధ్వజమెత్తారు. యువత చిన్న వ్యాపారస్తులు రెండు సంవత్సరాల నుండి ఈ రాజీవ్ యువ వికాస్ పథకం కింద లబ్ధి పొందేందుకు మైనారిటీలు ఎదురుచూస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు,ఆర్థిక సహాయం, అర్హులైన లబ్ధిదారులకు 3 లక్షల రూపాయల వరకు సబ్సిడీ రుణాలు అందిస్తారని, ఇందులో 50 వేలలోపు యూనిట్లకు 100 శాతం సబ్సిడీ లభిస్తుందని వివరించారు.అర్హత, వయస్సు, దరఖాస్తు చేసుకునే యువత వయస్సు 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలని,

ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి రెండు సంవత్సరాలు పూర్తయిందని, అయినా ఇంతవరకు తెలంగాణలో ఈ పథకంతో ఏ ఒక్క యువత కూడా లబ్ధి చేకూర లేదని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అలాగే మరొక పథకం దూదేకులకు ఒక లక్షా రూపాయల ఆర్థిక సాయంతో పాటు ఎలక్ట్రానిక్ స్కూటీలు అందజేస్తానని అన్నారని, ఈ పథకం కూడా తెలంగాణలో ఏ ఒక్క వెనుకబడ్డ మైనార్టీకి లబ్ధి చేకూరలేదని ఆయన చెప్పారు.



ఎందుకు ఈ ప్రభుత్వం మైనార్టీల పట్ల దొంగ ప్రేమ చూపెడుతుందో అంతుబట్టడంలేదని ఆయన వాపోయారు. మైనార్టీల ఓట్లు వాడుకోవడం తప్ప మైనార్టీలకు సాయం చేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు.

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటమేరకు మైనార్టీలకు తెలంగాణ యువతకు తక్షణమే నిధులు విడుదల చేసి, తెలంగాణ ప్రజలకు అందించాలని ఆయన డిమాండు చేశారు. అలాకాకుండా యువతతోటి పెట్టుకుంటే పుట్టగతులు ఉండవన్న విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవెంత్ రెడ్డి మరువకూడదని హెచ్చరించారు. ముస్లీం మైనారిటీల హక్కుల పరిరక్షణ కోసం బీసీ మైనార్టీ సంగారెడ్డి జిల్లా సంఘం నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# స్వయంకృషితో యువత ముందడుగు వేయాలి

**బొల్లారం డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి**

ఐ డి ఎ బొల్లారం,జూన్,04;(మనం న్యూస్): స్వయంకృషితో యువత ముందడుగు వేయడం అభినందనీయమని బొల్లారం డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని చేపల మార్కెట్ సమీపంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన బసంత్ అనే యువకుడు ఏర్పాటుచేసిన బార్బర్ షాపును ఆనంద్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్



చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వయంకృషితో ఉపాధి అవకాశాలను ఏర్పరచుకోవడం అభినందనీయమన్నారు. మంచి ఆలోచనకు శ్రీకారం చుట్టడమే కాకుండా నలుగురికి ఉపాధిని కల్పిస్తున్న యువకుడికి శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార సంస్థ దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నిర్వాహకులు స్థానికులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధంతో పర్యావరణనికి రక్ష

**ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి**
**సర్పంచ్ జయభారతి**

వర్గల్ జూన్4 మనం న్యూస్: ప్లాస్టిక్ నిషేధంతో పర్యావరణన్ని రక్షించుకోవచ్చు అని, బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వర్గల్ సర్పంచ్ జయభారతి కోరారు. వర్గల్ గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం సర్పంచ్ అధ్యక్షతన వార్డు సభ్యులతో కలిసి విలేజ్ సెక్రటరీ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్లాస్టిక్



వినియోగం నిషేధించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తడి-పొడి చెత్తను వేరుచేసి గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలన్నారు. గ్రామ సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి విలేజ్ సెక్రటరీ అన్నపూర్ణ మోతుకు ఆకు విస్తరాలను పంపిణీ చేసి, ప్లాస్టిక్ విస్తరలను నిషేధించాలని కోరారు. చేశారు. వర్గల్ మండల కేంద్రంలో పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాల ద్వారా విద్యార్థులకు అత్యాధునిక డిజిటల్ విద్యాను అందిస్తున్నందున విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు వర్షాకాలంలో సన్నరకం దాన్యాన్ని పండించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, పీఎం శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశంగౌడ్ తోపాటు వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మృతుని అంత్యక్రియలకు రూ.5వేల ఆర్థిక సాయం

నంగునూరు, జూన్ 04 మనం న్యూస్:-సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం, వెంకటాపూర్ గ్రామానికి చెందిన తడ్కపల్లి పోచయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పోచయ్య అంత్యక్రియల నిమిత్తం రూ. అయిదు వేల ఆర్థిక సహాయం అందించారు. గురువారం గ్రామ సర్పంచి రేకులపల్లి సంతోష్ రెడ్డి ద్వారా ఈ డబ్బులను పంపించారు. హరీశ్ రావు ఆదేశాల మేరకు సర్పంచి రేకులపల్లి సంతోష్ రెడ్డి తడ్కపల్లి పోచయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. అంత్యక్రియల నిమిత్తం రూ. అయిదు వేల ఆర్థిక సహాయం అందించారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రంగు రాజు గౌడ్, ఉప సర్పంచి గుండెల్లి కవిత రాజు, వార్డు సభ్యులు దుంబాల సాయి కిరణ్ గౌడ్, లింగంపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రేకులపల్లి కోటీశ్వర్ రెడ్డి, తడ్కపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# హత్నూర పోలీసు స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

స్టేషన్ ఆవరణ, రికార్డులు,
సిబ్బంది బ్యారెక్స్ పరిశీలన.
ప్రతి రికార్డును ఆన్లైన్లో అప్డేట్ చేయాలి.
విధి నిర్వహణలో
అంకితభావంతో పనిచేయాలి.
సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో
అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.
పోలీసు స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారులతో
మర్యాదగా మాట్లాడాలి .
జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.








సంగారెడ్డి జూన్ 04 మనం న్యూస్ ప్రతినిధి : హత్నూర పోలీసు స్టేషన్ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలు, సిబ్బంది బ్యారెక్స్ పరిశుభ్రతను పరిశీలించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహించగలమని, అందుకు సిబ్బంది ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు.

అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక (ప్లాన్ ఆఫ్ యాక్షన్) ఉండాలని అన్నారు.

తరచూ వాహనాల తనిఖీలు, నాకాబందీ వంటి ప్రత్యేక డ్రైవ్లు నిర్వహించి అనుమానిత వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, కేడీలు, అనుమానిత వ్యక్తుల వివరాలు ప్రతి సిబ్బందికి తెలుసుకొని ఉండాలని, పగలు-రాత్రి బీట్లలో క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ ఆన్లైన్ రికార్డుల్లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల నేరాలు, సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్హెచ్ఓ కు సూచించారు.

సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని, తమకు కేటాయించిన విధులను పూర్తి బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసు స్టేషన్కు వచ్చే వారితో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యలను ఓపికగా విని సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

పోలీసు శాఖలో శారీరక దారుఢ్యం ఎంతో ముఖ్యమని, ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ ఫిట్నెస్ను కాపాడుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగతంగా గానీ ఎలాంటి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారుల ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఈ తనిఖీలో హత్నూర ఎస్హెచ్ఓ శ్రీధర్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## తారకళాశాలలో దోస్తు ద్వారా డిగ్రీలో ప్రవేశాలకు చివరి అవకాశం



సంగారెడ్డి జూన్ 4 మనం న్యూస్ ప్రతినిధి: తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో దోస్త్ ద్వారా డిగ్రీ లోని వివిధ కోర్సులలో అడ్మిషన్లు పొందుటకు దోస్తు మూడవ దశ అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఇది చివరి అవకాశం అని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపినారు. తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో డిగ్రీలో అడ్మిషన్లకై దోస్త్ ద్వారా రెండవ దశలో సీట్లు వచ్చినవారు తమ సీటును రిజర్వేషన్ చేసుకొనుటకు ఆన్లైన్ సెంటర్ల ద్వారా గాని, మీసేవ ద్వారా గాని రేపటి లోపు సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని, లేనిచో వారి సీటు రద్దవుతుందని తెలిపినారు. తారా కళాశాల తెలంగాణలోని ఉన్నతమైన పది కళాశాలలో ఒకటని, ఈ కళాశాలలో బి.ఏ; బి.ఎస్సి. లైఫ్ సైన్సెస్; బి.ఎస్సి. ఫిజికల్ సైన్సెస్; బి.సి.ఏ.; బి.బి.ఏ.; బీ.కాం, కంప్యూటర్స్ వంటి కోర్సులతోపాటు ఉపాధిని కల్పించే బీకాం (బి.ఎఫ్.ఎస్.ఐ); బీ.కాం. (హెచ్.ఆర్); బి.బి.ఏ. (రిటైలింగ్) మరియు బి.ఫార్మసీ. కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఈ కోర్సులను బోధించడానికి అత్యధిక అనుభవము కలిగిన అధ్యాపక బృందం అందుబాటులో ఉందని తెలిపినారు. ఈ కళాశాలలో అడ్మిషన్ పొందిన వారికి ఎన్సిసి, ఎన్.ఎస్.ఎస్., క్రీడల వంటి సదుపాయాలతో పాటు విద్యార్థులు రాష్ట్ర ,జాతీయ స్థాయి శిబిరాలలో పాల్గొనుటకు అవకాశం ఉందని తెలిపినారు. కళాశాలలో సైన్స్ విద్యార్థులకు ఆధునిక సదుపాయాలు కలిగిన లాబరేటరీ సదుపాయాలు ఉన్నాయని, కంప్యూటర్ విద్యార్థులకు పూర్తి సదుపాయాలతో కంప్యూటర్ ల్యాబ్లు ఉన్నాయని, విద్యార్థులకు జిమ్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. వీటన్నింటితో పాటు అన్ని కోర్సులకు సంబంధించిన పుస్తకాలు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలతో అతిపెద్ద లైబ్రరీ సదుపాయం బాటులో ఉందని, వీటన్నింటితో పాటు ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్షిప్ సదుపాయం ఉందని, పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రభుత్వ పాఠశాల, మరియు కళాశాలలో చదివిన అమ్మాయిలకు అజిత్ ప్రేమ్ జీ ఫౌండేషన్ సంవత్సరానికి 30 వేల స్కాలర్షిప్ సదుపాయాన్ని అందిస్తున్నదని, అదే విధంగా అమ్మాయిలకు సంవత్సరానికి 10,000 వరకు మలబార్ గోల్ స్కాలర్షిప్ సదుపాయం అందుబాటులో ఉందని తెలిపినారు.

కావున దోస్తు ద్వారా మూడవ దశ అడ్మిషన్ల ప్రక్రియ ఈనెల 15వ తారీకు వరకు ఉందని, డిగ్రీ చదివే విద్యార్థులు తారా కళాశాలకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి అడ్మిషన్ పొందాలని తెలిపినారు. దోస్తు ద్వారా డిగ్రీలో అడ్మిషన్ పొందడానికి ఇదే చివరి అవకాశం అని, విద్యార్థులు దీనిని గమనించి తారా కళాశాలలో మూడవ దశ అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని తెలిపినారు.

తారా కళాశాల సంగారెడ్డి జిల్లాలోని ఐడి కళాశాలని, ఈ కళాశాలకు జాతీయస్థాయి న్యాప్ ఏ ప్లస్ గ్రేడ్ లభించిందని, అత్యున్నతమైన విలువలు కలిగిన, అనుభవము కలిగిన అధ్యాపక బృందం కలిగినటువంటి ఈ కళాశాలలో విద్యార్థులు అడ్మిషన్ పొందాలని తెలిపినారు. దోస్తు ద్వారా మూడవ దశ అడ్మిషన్లు ఈనెల 15వ తేదీ చివరి అవకాశం అని పేర్కొన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే అభ్యర్థులు నేరుగా కళాశాలను సందర్శించి వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని పేర్కొన్నారు.

---

## తెలంగాణ ఆశా కిరణం హరీష్ అన్న

- అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగా రెడ్డి
- మాజీ మంత్రి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు



పటాన్ చెరు, జూన్ 4(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు పుట్టిన రోజు సందర్భంగా అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసానికి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి వెళ్లి హరీష్ రావుకు శాలువ కప్పి, పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హరీష్ రావు పరిపూర్ణ ఆరోగ్యంతో, చిరకాలం ప్రజా సేవలో ఉండాలని ఆయన అభిలషించారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, నాయకులు ఉపేందర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ బహిరంగ సభను విజయవంతం చేయండి

- బీసీ , ఎస్సీ , ఎస్టీ - జేఏసీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్




సిద్దిపేట రిపోర్టర్, జూన్04 మనం న్యూస్: సామాజిక న్యాయం - రాజ్యాధికారం సాధనే ధ్యేయంగా, 'ఎవరి కులం ఎంతో..! వారికంత వాటా..!' అనే నినాదంతో బీసీ , ఎస్సీ , ఎస్టీ - జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూన్ 5 వ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించనున్న బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు, కుల సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని బీసీ , ఎస్సీ , ఎస్టీ - జేఏసీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ లో ఎవరి కులం ఎంత ఉందో వారి జనాభా లెక్కల ప్రకారం వారికి అన్ని రంగాలలో సమన వాట దక్కాలని డిమాండ్ చేస్తూ ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభ కి ముఖ్య అతిథిగా బీసీ , ఎస్సీ , ఎస్టీ - జేఏసీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజ్ హాజరు అవుతారని తెలిపారు. జూన్ 5 వ తేదీ సాయంత్రం 4 గంటలకు సిద్దిపేట లోని ప్రభుత్వ బాలుర హై స్కూల్ మైదానంలో (సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రాంగణం) జరిగే ఈ బహిరంగ సభకు బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు బోయిని సదన్, డి బి రాజు, భాస్కర్, మల్లికార్జున్, రాజన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ బడుల్లో చేరితే పిల్లల భవిష్యత్ బంగారం




నంగునూరు, జూన్ 04 మనం న్యూస్:-సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు ఉన్నత విద్యతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ విస్తృత అవకాశాలు లభిస్తాయని మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ తెలిపారు. నంగునూరు మండలం మగ్దూంపూర్ గ్రామంలో నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాలిటెక్నిక్, ఐఐఐటీ, బీటెక్, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ వంటి ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రత్యేక అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రాధాన్యత లభిస్తుందన్నారు.

ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు బోధన అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు ఉచిత టిఫిన్, మధ్యాహ్న భోజనం, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్ తదితర సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్కు బలమైన పునాది వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాకాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ శామంతుల లాస్య నర్సింలు, వార్డు సభ్యులు అచ్చిన హరికిషన్, స్వామి, జెల్ల సుమలత-పోశాద్రి యాదవ్, గ్రామ నాయకులు వాసర యాదమల్లు, బట్ట బాలరత్నం, పాఠశాల ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, దీకొండ గోవర్ధన్, ఎం.రాజయ్య, కల్లూరి నర్సింలు, గ్రామస్తులు పాల్గొన్నారు. బడి బాట కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

# హుస్నాబాద్ క్రీడా రంగానికి మరో గౌరవం..

**కంటె రాజుకు ఎన్ఐఎస్ సైక్లింగ్ కోచ్ గా సీటు...**



హుస్నాబాద్ జూన్ 4 మనం న్యూస్ : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోని నేతాజీ సుభాష్ జాతీయ క్రీడా విశ్వవిద్యాలయం, ఎన్ ఐ ఎస్ పాటియాలాలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను సైక్లింగ్ కోచ్గా తెలంగాణ రాష్ట్రం నుంచి ఏకైక అభ్యర్థిగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ కంటె రాజు ఎంపిక కావడం విశేషం.

గత 20 సంవత్సరాలుగా ప్రైవేట్ పాఠశాలల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గా సేవలందిస్తున్న కంటె రాజు, హుస్నాబాద్ నియోజకవర్గ యువతకు పోలీస్ నియామకాల కోసం ఉచిత శిక్షణ అందించి అనేక మందిని ఉద్యోగాల్లో స్థిరపడేలా చేశారు. కానిస్టేబుల్, ఎస్ఐ, ఆర్మీ జవాన్లతో పాటు ఒక ఐపీఎస్ అధికారిని కూడా తీర్చిదిద్దిన ఘనత ఆయన సొంతం. అదే విధంగా సైక్లింగ్ క్రీడలో విద్యార్థులను రాష్ట్ర, జాతీయ, దక్షిణాసియా స్థాయిలలో రాణించేలా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. క్రీడా రంగంలో ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా ఎన్ ఐ ఎస్ సైక్లింగ్ కోచ్ సీటు సాధించడం హుస్నాబాద్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్పర్సన్ చిత్తారి పద్మ, మున్సిపల్ కమిషనర్ టి.మల్లిఖార్జున్, కౌన్సిలర్లు బూరుగు లత, సావుల మంజుల, బొల్లి శ్రీనివాస్, గాదెపాక రవీందర్, వాల సుప్రజ, పిల్లి తిరుపతి, వైద్యం కిరణ్, అనూష, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు బూట్ల రాజమల్లయ్య, కుసుమ సదానందం, వేముల వెంకటస్వామి, రాగుల శ్రీనివాస్, అరవింద్, శ్రీనివాస్ యాదవ్, రాజేష్ తదితరులు కంటె రాజును అభినందించారు.

# శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి కీలక నిర్ణయాలు

**పాలకమండలి సమావేశంలో హుస్నాబాద్ సభ్యుల సూచనలు..**

హుస్నాబాద్ జూన్ 4 మనం న్యూస్: శాతవాహన యూనివర్సిటీ 86వ పాలకమండలి (ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్) సమావేశం తెలంగాణ ప్రభుత్వ సచివాలయంలోని సమావేశ మందిరంలో విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి యోగితా రానా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి, శాతవాహన యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు బొలిశెట్టి రజిత పాల్గొని యూనివర్సిటీ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై తమ అభిప్రాయాలు వెల్లడించారు.

ఈ సమావేశంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సతీష్ కుమార్ యూనివర్సిటీ ప్రగతి, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, మౌలిక వసతుల విస్తరణ, విద్యా ప్రమాణాల పెంపు తదితర అంశాలపై పాలకమండలి ముందు సమగ్ర నివేదికను సమర్పించారు.యూనివర్సిటీ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన వివిధ పనులకు నిధుల కేటాయింపుతో పాటు పలు కీలక నిర్ణయాలను పాలకమండలి ఆమోదించినట్లు హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలిపారు. ఈ నిర్ణయాలు శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి మరింత దోహదపడతాయని పేర్కొన్నారు.



# ఇళ్ల స్థలాలు, పల్లె ప్రకృతి వనం, సెల్ టవర్‌కి వినతి

**మంబాపూర్ సమస్యలపై అధికారులను కలిసిన గ్రామస్తులు**

గుమ్మడిదల ( మనం న్యూస్ ) జూన్ 4 : గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన వివిధ సమస్యలపై గురువారం నాడు సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ సంగీత మరియు పలువురు అధికారులను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ఇళ్ల స్థలాల మంజూరైనప్పటికీ ఇప్పటివరకు లబ్ధిదారులకు స్థలాలు చూపించలేదని సర్వే నెంబర్ 8లో 62 మంది లబ్ధిదారులను గుర్తించి స్థలాలు చూపించకపోవడం బాధాకరమని అధికారులను కలిసి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సర్వే నెంబర్ 34 లో ఉన్న పల్లె ప్రకృతి వనం భూమిని కొంతమంది అక్రమ కబ్జాకు పాల్పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. గ్రామంలోని సెల్ ఫోన్లకు సిగ్నల్స్ లేక తీవ్ర ఆందోళన ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామంలోని బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ని ఏర్పాటు చేసి గ్రామాన్ని ఆదుకోవాలని వారి కోరారు. ప్రస్తుతం కేటాయించిన భూమి అటవీ శాఖకు చెందినదని అధికారులు స్పందించడం లేదని తెలిపారు. రెవిన్యూ మరియు అటవీశాఖ సంయుక్తంగా సర్వే నిర్వహిస్తే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ తలారి దయానంద, మాజీ వార్డు సభ్యుడు యాట నాగరాజు, మద్దూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# హుస్నాబాద్లో వార్డు సభలు నిర్వహణ

హుస్నాబాద్ జూన్ 4 మనం న్యూస్: హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 1, 10, 12, 14, 20 వార్డుల్లో సంబంధిత వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన వార్డు సభలు నిర్వహించారు. 14వ వార్డు సభకు ముఖ్య అతిథిగా పురపాలక సంఘ చైర్పర్సన్ దండి లక్ష్మి హాజరయ్యారు. వార్డు సభల అనంతరం పట్టణంలో రోడ్ల శుభ్రత, డ్రైనేజీల పరిశుభ్రత, క్రిమిసంహారక మందుల స్ప్రేయింగ్, బ్లీచింగ్ చల్లడం వంటి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ, పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పట్టణ పరిశుభ్రతకు భాగస్వాములు కావాలని కోరారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనల ప్రకారం చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని సూచించారు. వార్డులకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి .మల్లికార్జున్, వైస్ చైర్పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు చెన్నబోయిన అనూష, సావుల మంజుల, కేశవేని రమేష్, గోపగోని శోభన్ గౌడ్,మున్సిపల్ అధికారులు, జవాన్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హరీష్ రావుపై అభిమానం చాటుకున్న అభిమాన నాయకుడు నామా రవికిరణ్

జహీరాబాద్ జూన్ 4 మనం న్యూస్: మాజీ మంత్రి హరీష్ రావు జన్మదినన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బిఆర్ఎస్ నాయకుడు నామ కిరణ్ గుప్తా తన అభిమానాన్ని చాటుకున్నాడు. సంకష్ట చతుర్థి తోడు కావడంతో జహీరాబాద్ నుండి న్యాల్ కల్ మండలం బంగ్లామీర్జాపూర్ సమీపంలో రేజింతల్ గ్రామ పరిధిలో, బీదర్- జహీరాబాద్ రహదారి పక్కన గల సిద్ధివినాయక ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. హరీష్ రావు పేరిట ప్రత్యేక పూజలు కూడా జరిపిన పిమ్మట జహీరాబాద్ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు





పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బస్సు స్టాండు ఎదురుగా రోడ్డుపై అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అటుపిమ్మట కేక్ కట్ చేశారు. నామ కిరణ్ అంకితభావం, హరీష్ పై అభిమానంపై పలువురు అభినందనలు తెలియజేశారు. నామా రవికిరణ్ గుప్తా హరీష్ రావు తాలూకు ఏ కార్యక్రమం చేపట్టినా అది అందరిని ఆకట్టుకుంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు. హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసే ఫ్లెక్సీబోర్డులు కూడా ఎంతో గర్వించదగ్గ విధంగా రూపొందించిన నామా రవికిరణ్ గుప్తా అందరి మన్ననలు పొందారు.



## మున్సిపాలిటీలో కొనసాగుతున్న జనాభా లెక్కల సేకరణ

ఐ డి ఏ బొల్లారం,జూన్.04;(మనం న్యూస్): జిన్నారం మున్సిపల్ కేంద్రంలో జనగణన అధికారులు ఇంటింటికీ తిరుగుతూ జనాభా వివరాల సేకరణను ఎన్యుమరేటర్లు ముమ్మరంగా చేపట్టారు. బుధవారం ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల సంఖ్య, విద్యార్హతలు, ఉపాధి తదితర కీలక వివరాలను సెల్ ఫోన్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేస్తున్నారు. ప్రజలంతా సరైన సమాచారం అందించి ఈ ప్రక్రియకు సహకరించాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో జనాభా లెక్కల సేకరణ విజయవంతంగా కొనసాగుతోందని సంబంధిత అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో సెన్సస్ సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్టీ నిరుద్యోగ యువతకు జూన్ 6న నైపుణ్యాభివృద్ధి అవగాహన, ప్రేరణ శిబిరం

**జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి బి. వెంకటేష్**



సంగారెడ్డి, జూన్ 4 మనం న్యూస్ ప్రతినిధి :- జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ నిరుద్యోగ యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఒకరోజు నైపుణ్యాభివృద్ధి అవగాహన మరియు ప్రేరణ శిబిరాన్ని ఈ నెల 6వ తేదీన ఉదయం 11 గంటలకు సంగారెడ్డి ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి బి. వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా 114 మంది ఎస్టీ నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకుని నిర్వహిస్తున్న ఈ శిబిరం ద్వారా యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వివిధ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం, ఉపాధి మరియు స్వయం ఉపాధి అవకాశాలను పరిచయం చేయడం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ నైపుణ్య శిక్షణ సంస్థల ప్రతినిధులు, మోటివేషనల్ కౌన్సిలర్లు పాల్గొని యువతకు కెరీర్ మార్గనిర్దేశం చేయనున్నారని,అలాగే శిక్షణ అనంతరం లభించే ఉపాధి అవకాశాలు, ప్లేస్మెంట్ అవకాశాలు, స్వయం ఉపాధి మార్గాలపై సమగ్ర సమాచారం అందించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, అగ్రికల్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, బ్యూటీ అండ్ వెల్నెస్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ స్కిల్ కౌన్సిల్, ఎన్ఐ-ఎంఎస్ఎంఈ శిక్షణ సంస్థలు పాల్గొని తమ శిక్షణ కార్యక్రమాలను యువతకు వివరించనున్నట్లు తెలిపారు.

జిల్లా పరిధిలోని అర్హత కలిగిన ఎస్టీ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శిబిరంలో పాల్గొని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని ఆయన కోరారు.

# ఇంచార్జి మంత్రి చొరవ.. ధాన్యం నిల్వకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

**దేవులపల్లి యాదగిరి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్**



నంగునూరు, జూన్ 04 మనం న్యూస్:- సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి డాక్టర్ వివేక్ వెంకట్ స్వామి ప్రత్యేక చొరవతో ధాన్యం నిల్వ చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి తెలిపారు. గట్లమల్యాల, పాలమాకుల గ్రామాల్లో ఉన్న గోదాములను ధాన్యం నిలువ చేసేందుకు మంత్రి ఆదేశాలతో జిల్లా కలెక్టర్ కేటాయించారని చెప్పారు. ఈ మేరకు గురువారం ధాన్యాన్ని ఈ గోదాముల్లో నిలువ చేసే కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి దేవులపల్లి యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్లమల్యాల, ఖాతా, అంక్షాపూర్, ముంద్రాయి, రాజగోపాల్ పేట గ్రామాలలోని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేస్తామని చెప్పారు. బియ్యపు మిల్లుల్లో ధాన్యానికి సరిపడా స్థలం లేకపోవడంతో వారు ధాన్యాన్ని దింపుకోవడానికి అంగీకరించడం లేదన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి నష్టం జరగకుండా గిడ్డంగుల్లో నిల్వ చేయాలని నిర్ణయించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పీఏసీఎస్ లు, డ్వాక్రా మహిళా గ్రూప్ లకు ఎలాంటి సబంధం లేకుండా ప్రభుత్వం నేరుగా కొనుగోళ్ళు చేసి డబ్బులు చెల్లించదాంతో పాటు,ప్రభుత్వ గోదాములలో నిల్వలు చేసి రైతులను ఆదుకోవాలని నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖాతా సర్పంచ్ పుల్లూరు సోని మహేశ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పయ్యావుల లింగం, జీపీవోలు మమత, రమేశ్, ఉపసర్పంచులు, తిప్పని శ్రీనివాస్, ఏటి చంద్రం, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గాండ్ల రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్ గంగుల రవి, కరెడ్ల వెంకట్ రెడ్డి, డ్వాక్రా మహిళా సంఘాల సీసీలు, కాంగ్రెస్ నాయకులు బస్వరాజు రాములు, ఆరెపల్లి సురేశ్, రాజు, చంద్రం పాల్గొన్నారు.



## ప్రజా అవసరాలకు అనుగుణంగా పరిపాలన అందిస్తాం

**గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ : కుమార్ గౌడ్.**

గుమ్మడిదల ( మనం న్యూస్ ) జూన్ 4 : ప్రజా అవసరాలకు అనుగుణంగా పరిపాలన అందిస్తామని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం నాడు గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం నాలుగు4,5,6,7,8 వార్డులకు గాను వార్డు సభ మున్సిపల్ కమిషనర్ దశరథ్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సభా కార్యక్రమం నిర్వహించారు. వివిధ సమస్యలపై వార్డు ప్రజలు కౌన్సిలర్లు పలు సమస్యలపై సభలో ప్రస్తావించారు. సమస్యలను అధికారులు నమోదు చేశారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చైర్మన్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు నిర్మల, మాధవి, రాధిక, సంజీవరెడ్డి, కిషన్, రమేష్, రాజిరెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు నూర్జహాన్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మల్లంపల్లి యువకుడికి సైన్యంలో చోటు

**అగ్నివీర్‌గా బబ్బురు సిద్దార్థ ఎంపిక**

అక్కన్నపేట మండలం జూన్ 04 మనం న్యూస్: అక్కన్నపేట మండలం లోని మల్లంపల్లి : నిరంతర కృషి, పట్టుదల ఉంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని మల్లంపల్లి గ్రామానికి చెందిన యువకుడు బబ్బురు సిద్దార్థ నిరూపించారు. భారత సైన్యంలో ప్రతిష్టాత్మకమైన 'అగ్నివీర్' రిక్రూట్మెంట్ ప్రక్రియలో ఆయన అన్ని విభాగాల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి, తుది ఎంపికలో విజయం సాధించారు.

చిన్ననాటి నుంచే దేశ సేవ చేయాలనే బలమైన సంకల్పంతో ఉన్న సిద్దార్థ, అందుకోసం ప్రత్యేకంగా శారీరక, మానసిక శిక్షణ పొందారు. అగ్నివీర్ నియామకాల్లో భాగంగా నిర్వహించిన రాత పరీక్షలు, కఠినమైన శారీరక దారుఢ్య పరీక్షలు (ఫిజికల్ టెస్ట్స్), మరియు వైద్య పరీక్షల్లో విజయం సాధించి దేశ రక్షణ రంగంలోకి అడుగుపెట్టే సువర్ణావకాశాన్ని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా బబ్బురు సిద్దార్థ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి భారత సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలనేది తన కల అని, తల్లిదండ్రుల ప్రోత్సాహం, స్నేహితుల మద్దతుతోనే ఈ రోజు ఈ స్థాయికి చేరుకున్నానని ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కఠిన శిక్షణను పూర్తి చేసుకుని, దేశ సరిహద్దుల్లో భారతావని రక్షణకై పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ యువకులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



# స్వర్గీయ బాగారెడ్డి సేవలు చీరస్మరణీయం: ఎమ్మెల్యేలు

జహీరాబాద్ జూన్ 4 మనం న్యూస్: లోక్ సభ మాజీ సభ్యులు, మాజీ మంత్రి స్వర్గీయ మొగిలిగుండ్ల బాగారెడ్డి జహీరాబాద్ ప్రాంతానికే కాకుండా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పలు పరిశ్రమలు నేలకోల్పి ప్రజల మనస్సులో చిరాస్థాయిగా నిలిచినట్లు జహీరాబాద్, నారాయణఖేడ్ నియోజక వర్గాల ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్ రావు, పి సంజీవరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టరు సిద్దం ఉజ్వల్ రెడ్డిలు పేర్కొన్నారు.

జహీరాబాద్ పట్టణంలోని సుభాష్ గంజ్ బాగారెడ్డి ఇంటి వద్ద ఎర్పాటు చేసి బాగారెడ్డి 22వ వర్ధంతి సభకు వారు ముఖ్య అతిథులుగా పాల్గొని, ప్రసంగించారు. జహీరాబాద్ నియెజకవర్గ శాసనసభ స్థానం నుండి ఏడు పర్యాయాలు ఎమ్మెల్యేగాను, నాలుగు పర్యాయాలు పార్లమెంట్ సభ్యుడిగా వరసగా విజయాలు సాధించి ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడిగా నిలిచినట్లు వారు తెలిపారు. ఒకే ప్రాంతం నుండి వరుసగా ఏడు పర్యాయలు ఎమ్మెల్యేగా, నాలుగు పర్యాయలు పార్లమెంట్ సభ్యుడిగా విజయం సాధించడంతో బాగారెడ్డి సేవలను గుర్తించిన అప్పటి కేంద్ర ప్రభుత్వం భారత్ కా మహాన్ సుపుత్రు అవార్డును ప్రధానం చేసి, సత్కరించినట్లు వారు గుర్తు చేశారు. మాజీ ప్రదాని స్వర్గీయ ఇందిరాగాందీని మెదక్ లోక్ సభ స్థానం నుండి గెలిపించి, బాగారెడ్డి తన ప్రత్యేక స్థానం సాధించినట్లు తెలిపారు.ఆ గుర్తింపుతో అప్పట్లో పటాన్ చెరు ప్రాంతంలో పలు పరిశ్రమలు నెలకొల్పించి బాగారెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజల్లో ప్రత్యేక స్థానం సంపాదించినట్లు తెలిపారు. జహీరాబాద్ ప్రాంతంలో నిజాం చక్కెర కార్మాగారం స్థాపించి రైతాంగానికి ఎంతో మేలు చేశారని తెలిపారు. ఆల్విన్ నిసాన్ ( మహీంద్రా) కార్మాగారం, ఎంఆర్ఎఫ్,రాక్ హుల్, ఎస్పీసిఎల్, అల్లానా, వివిస్టీ వంటి పలు కార్మాగారాలను నెలకోల్పి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు గుర్తు చేశారు.రాజకీయాలకు అతీతంగా ప్రజలందరితో కలిసి,మేలసి ఉంటు వరసగా బాగారెడ్డి విజయాలు సాధించి అజాత శత్రువుగా నిలిచారని, చెరుకు బాగారెడ్డిగా ఖ్యాతి గడించారని తెలిపారు. బాగారెడ్డి చేసిన సేవలు నేటికి ప్రజల హృదయలలో చీరాస్థాయిగా నిలిచి ఉన్నట్లు వారు తెలిపారు. బాగారెడ్డి తనయుడు ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ మాజీ ఛైర్మన్ ఎం.జైపాల్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి ఎం.బాగారెడ్డి జిల్లాకు చేసిన సేవలు ఎనలేని వని ఆయన పేర్కొన్నారు. ఆయన సేవలను గుర్తించి రాకీయాలకు అతీతంగా నాయకులు పాల్గొని బాగారెడ్డి 22వ వర్ధంతి సభను విజయవంతం చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.ముందుగా బాగారెడ్డి 22వ వర్ధంతి సభ సంసర్భాంగా వివిధ పార్టీలకు చేందిన నాయకులు, బాగారెడ్డి అభిమానులు పాల్గొని బాగారెడ్డి చిత్ర పటానికి పూల మాలలు,పూలు అర్పించి ఘనంగా శ్రద్ధంజలి ఘటించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, జహీరాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామకృష్ణ రెడ్డి,జి.గుడప్ప, నారాయణఖేడ్ మాజీ జేడ్పీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బసంత్ పూర్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సంజీవరెడ్డి,తంజీం, తట్టు నారాయణ,వేంకటేశం, బీజేపీ నాయకయలు అరుణ కొలస్, బుచ్చిరెడ్డి, పాండురంగా రెడ్డి, మోహన్ రెడ్డి, నౌబాద్ జగన్నాథం, యం.శ్రీనివాస్ గౌడ్, అఫ్సర్ దిల్దార్ తదితరులు పాల్గోన్నారు.





## ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఎ. రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి.**

నంగునూరు, జూన్ 04 మనం న్యూస్ :- సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా పంచాయతీ అధికారి ఎ.రవీందర్ చెప్పారు. నంగునూరు ఎంపీడీవో మహబూబ్ అలీ అన్నారు. గురువారం నంగునూరు మండలం అప్పలాయ చెరువు గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ సత్యం అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు.ఇందుకోసం అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీడీవో మహబూబ్ అలీ మాట్లాడుతూ రసాయన ఎరువులను మోతాదుకు మించి వాడ వద్దని సూచించారు. సాధ్యమైనంత మేరకు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలన్నారు. నిబంధనల మేరకు రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఓటరు తనిఖీ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం తడి, పొడి, ప్రమాదకరమైన, హానికరమైన చెత్తను వేరు చేసి చెత్త బండికి అందించాలని చెప్పారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బడి ఈడు పిల్లలందరిని చేర్పించాలని కోరారు. ప్రభు పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి చేయూత ఇచ్చి ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని కోరారు. గ్రామీణ మంచినీటి సరఫరా పథకం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సౌమ్య, వ్యవసాయ విస్తరణాధికారి ఎ.పవన్, పంచాయతీ కార్యదర్శి ఆర్.ప్రత్యూష, జీపీఓ ఎన్. సాయిలు, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్రమైన, పారదర్శకమైన, ఖచ్చి తత్వమైన ఓటరు జాబితాయే లక్ష్యంగా పనిచేయండి





జహీరాబాద్ జూన్ 4 మనం న్యూస్: సమగ్రమైన, పారదర్శక మైన, ఖచ్చితత్వమైన ఓటరు జాబితాలను రూపొందించాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరు తమ, తమ స్థాయిలో పనిచేయాలని జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా నాయక్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఖచ్చితంగా నిర్ధారించడానికి ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేకమైన గడువుతో కూడిన ఓటరు జాబితాలను ఏ తప్పుల్లేకుండా ఇంటింటికెళ్ళి సిద్ధం చేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బుధవారంనాడు జహీరాబాద్ మున్సిపల్ మీటింగ్ హాల్లో మున్సిపల్ పరిధిలో గల మొత్తం 73 మంది బిఎల్ఓ లకు 9 మంది సూపర్ వైజరులకు ఓటర్ల మ్యాపింగ్ పై మాస్టర్ ట్రేనర్లు పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. తహశీల్దారు పి దశరథ్ కూడా మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను చేపట్టే విధానం గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా నాయక్ పాల్గొని, బిఎల్ఓ లను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల రెవెన్యూ తహశీల్దారు పి దశరథ్, మున్సిపల్ కమీషనరు జి. ప్రభాకర్, మాస్టర్ ట్రేనర్లు డాక్టరు తులసిరామ్ రాథోడ్, డి శ్రీనివాస్ తో పాటు మండలం డిటి ఎన్నికల విభాగం సుకుమారి, ఎంఆర్ఐ ఖాజా ఖుతుబొద్దిన్ జాఫర్, మున్సిపల్ సిబ్బంది సతీష్ రాథోడ్, బాబన్న , రెవిన్యూ సిబ్బంది సురేఖ, నర్సింహ, జనార్ధన్, సురేష్, వివిధ ప్రాంతాల బిఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

## మునిపల్లి , కంకోల్ పీహెచ్సీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి





సంగారెడ్డి, జూన్ 4 మనం న్యూస్ ప్రతినిధి: జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితాదేవి సూచించారు. గురువారం నాడు మునిపల్లి మరియు కంకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది విధులకు సమయానికి హాజరవుతున్నారా లేదా అనే అంశాన్ని అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు.

అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వివిధ విభాగాలను సందర్శించి పరిశీలించారు.

ఆయా ఆరోగ్య కేంద్రాలను అందుబాటులో ఉన్న మందుల నిల్వలను తనిఖీ చేసిన డీఎంహెచ్వో, గడువు ముగిసిన (ఎక్స్పైరీ) మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిల్వ ఉంచరాదని ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులను ఉచితంగా, సకాలంలో అందించాలని, వైద్య సేవల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యులు సిబ్బంది సమయం పాలనపాటించాలని స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆమె పేర్కొన్నారు. మధ్యాహ్నం డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో వైద్య అధికారుల మీటింగ్ లో ప్రజలకు అందిస్తున్న కార్యక్రమాలను గురించి రివ్యూ చేశారు. అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించి వైద్య ఆరోగ్య శాఖకు మంచి పేరు తేవాలని కోరారు.